క్లుప్తంగా

మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి కొండల్‌రెడ్డి


కాంగ్రెస్‌లో చేరుతున్న కొండల్‌రెడ్డి

మఠంపల్లి : సీనియర్ పాత్రికేయుడు, మట్టపల్లి దేవస్థాన ట్రస్ట్ బోర్డు మెంబర్, మండలంలోని గుండ్లపల్లికి చెందినగుండా కొండల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు కొండల్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లావుల రాములు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో సీపీఐ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ బలపరిచిన నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, రాష్ట్ర కౌలుదారుల సంఘం కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, లింగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెంలో యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఓరుగంటి రవి సహకారంతో బాటసారులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ నరాల రుక్మారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆర్డీఓకు ఫిర్యాదు


ఆర్డీఓకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

అనంతగిరి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి ఆనుకొని ఉన్న గోవిందు కుంటలో మట్టిని పలువురు అక్రమంగా తరలిస్తున్నారని గురువారం అదే గ్రామానికి చెందిన దళిత కాలనీవాసులు కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు ఫిర్యాదు చేశారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. కార్యక్రమంలో ఎస్.సైదులు, లక్ష్మి, సరోజన, సుధాకర్, ముక్కంటి, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

సూర్యాపేటటౌన్ : అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ సంకినేని కృష్ణారావు, సుధాకర్ పీవీసీ డైరెక్టర్ మీలా రవిశంకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏవీఎం పాఠశాలలో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి ఉచిత క్రీడా శిక్షణను వారు ప్రారంభించి మాట్లాడారు. అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, అధ్యక్షుడు ఉప్పు నాగయ్య, బత్తుల దామోదర్‌రెడ్డి, అచ్యుతరామశర్మ, రమాదేవి, పాపయ్య, గురుచరణ్, గణేష్, నజీర్‌బాష, వెంకట్ పాల్గొన్నారు.

తాటి నర్సిరెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల కేంద్రానికి చెందిన కడియం వెంకట్ రెడ్డి మామ తాటి నర్సిరెడ్డి సంతాప సభను గురువారం స్థానికంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, వీరంరెడ్డి శంభిరెడ్డి, వెంకటరమణారెడ్డి, కడియం స్వప్న, షేక్ రాజ్ మహ్మద్, బాణోతు వెంకటేశ్వర్లు, అంజయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన మేకల మహేశ్వరి, చెన్నబోయిన పల్లవి ఇద్దరు టెన్త్ ఫలితాల్లో పది జీపీఏ సాధించడంతో ప్రతిభా పురస్కార అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం వారిని ఎంఈఓ బి. బాలునాయక్, హెచ్ఎం చిగుర్ల నర్సయ్య అభినందించి సన్మానించారు. అలాగే అర్వపల్లికి చెందిన కుంకుడుపాల హిమబిందు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో చదివి పది జీపీఏ సాధించి ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడంతో ఆమెను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ లింగాల రవి, ఉపాధ్యాయులు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతు కుదేలు


రెడ్లకుంటలో ఈదురుగాలులకు నేలరాలిన మామిడి కాయలు

- అసలే ఈఏడాది తక్కువ కాత కాసిన మామిడి తోటలు
- ఉన్న కొద్ది కాయలు కూడా ఈదురుగాలులకు నేలపాలు
- ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని మామిడి రైతులు కుదేలయ్యారు. అసలే ఈ ఏడాది సరైన పూత, పింద లేక అల్లాడుతున్న రైతన్నను ఈదురు గాలుల బీభత్సం నట్టేటా ముంచింది. కొద్దిపాటి కాతను కాపాడుకుంటున్న తరుణంలో ప్రకృతి ప్రతికూల వాతావరణం రైతన్నను ఆర్థిక నష్టాల ఊబిలోకి నెట్టింది. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన మామిడి రైతులకు కన్నీరే మిగిలింది.

4200 ఎకరాల్లో మామిడి సాగు..

సాధారణంగా మామిడిలో డిసెంబర్, జనవరి నెలల్లో పూత ప్రారంభమై ఫిబ్రవరి, మార్చి నుంచే దిగుబడి రావాలి. కానీ ఈ ఏడాది తోటల్లో పూతే మార్చిలో వచ్చింది. అదికూడా రాలిపోవడంతో చివరకు 30 శాతమే కాత కాసింది. ఆ కొద్దిపాటి కాయలు కూడా మంగళ, శుక్రవారాల్లో వీచిన ఈదురుగాలులకు రాలిపోయాయి. కాగా, కోదాడ డివిజన్‌లో 4200 ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయి. ఇప్పటివరకు 90 ఎకరాల్లో గాలిదుమ్ములకు తోటల్లో నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. మిగతా రైతులు కూడా తమకు వివరాలు అందజేస్తే పూర్తి పంట నష్టం నివేదికను వెంటనే ఉన్నతాధికారులకు నివేదిస్తామని అధికారులు అంటున్నారు.

నష్టపరిహారం అందించాలి



రెండు రోజులుగా వీస్తున్న ఈదురుగాలులకు తోటల్లో ఉన్న కొద్ది కాయలు కూడా రాలిపోయాయి. దీంతో తీవ్రంగా నష్టపోయాం. కావునమామిడి పంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలి.

– బాలేబోయిన రాజు, కాపుగల్లు, కౌలు రైతు

ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం

కోదాడ మండలంలో మామిడి నష్టంపై క్షేత్రస్థాయిలో తోటలను పరిశీలించి ప్రాథమిక అంచనా వేస్తున్నాం. పంట నష్టపోయిన రైతుల వివరాలతో కూడిన నివేదికను ఉన్నతాదికారులకు అందజేస్తాం.

– అనిత, ఉద్యానవన అధికారి, కోదాడ

బీమాపై రైతులకు అవగాహన లేక..

మామిడి తోటల్లో ఈ ఏడాది 30 శాతమే కాయలు కాశాయి. అందులోనూ 10 శాతం గాలిదుమ్ములకు రాలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రేట్లు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. బీమాపై అవగాహన లేకపోవడం, అవగాహన ఉన్న రైతులు వేల రూపాయలు పంట బీమా కట్టినా పంట నష్టపోయినప్పుడు పరిహారం రాకపోవడంతో బీమా కట్టడం లేదని రైతులు అంటున్నారు. కోదాడ ప్రాంతంలో గతంలో అనేకమంది రైతులు పంట బీమా కట్టినా వారికి నష్టపరిహారం రాలేదని చెబుతున్నారు.

వైభవంగా పాలపొంగళ్ల మహోత్సవం


అమ్మవారికి నైవేద్యం తయారు చేస్తున్న మహిళలు


పూజలు చేస్తున్న భక్తులు

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్ఠించి 16 రోజులు పూర్తయిన సందర్భంగా గురువారం ఆలయంలో పాలపొంగళ్ల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆలయం ఆవరణలో పాలు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

21 నుంచి తిరు కల్యాణ మహోత్సవాలు


అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలం మట్టపల్లి క్షేత్రంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 21 నుంచి 26 వరకు జరిగే స్వామివారి తిరు కల్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం హుజూర్‌గనర్‌లోని ఆర్‌డీఓ కార్యాలయంలో తిరుకల్యాణ మహోత్సవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా వివిధ శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో దేవాదాయ శాఖ నల్లగొండ సహాయ కమిషనర్ మహేంద్రనాథ్, సీఐ చరమందరాజు, రెవెన్యూ, పోలీస్ అధికారులు, ఆలయ అనువంశిక ధర్మకర్తలు, ఈఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్డీఓ, ఉద్యోగులు

కోదాడరూరల్ : ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధమని, ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించుటకు గురువారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి రంగా థియేటర్ వరకు డివిజన్ ఉద్యోగులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఆయా మండలాల తహసీల్దార్లు సాయాగౌడ్, రవికుమార్, ఆంజనేయులు, ధృవకుమార్, ఎంఈఓ సలీంషరీఫ్, పలు శాఖల ఉద్యోగులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు


మునగాల : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జైపాల్‌రెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తమ్మారంనకు చెందిన కె.చెన్నారెడ్డి, మధిర ప్రతాపరెడ్డి, సైదమ్మ మోహన్‌రెడ్డి, గుజ్జుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాల వారు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వారికి మంత్రి ఉత్తమ్ మూడు రంగుల కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో గుజ్జుల నర్సిరెడ్డి, చీమల వెంకటరెడ్డి, సైదిరెడ్డి, సీతారామిరెడ్డి, తిమ్మిరెడ్డి భిక్షంరెడ్డి, వీరానాగిరెడ్డి, కందుల నర్సిరెడ్డి, మల్రెడ్డి నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శేషం నాగేశ్వరరావు, కొండలు, సాంబయ్య, ఉసిరికాయల రామయ్య, గోపి, నాగేంద్రబాబు, యర్రం వీరారెడ్డి, లింగారెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లోకి..

మునగాల : మండలంలోని వెంకట్రాంపురంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి లచ్చిమళ్ల శోభన్‌బాబు, గోపతి ఆశయ్య, తోళ్ల రాంబాబు, బీజేపీకి చెందిన రామకృష్ణ కుటుంబాలు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కీత రమేష్, కాసర్ల కోటయ్య, పనస శ్రీను, బిట్టు వెంకన్న, సతీష్‌రెడ్డి, నరేష్, సాంబయ్య, విజయ్, సాయి, సురేష్, నర్సయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డిని గెలిపించాలి


మునగాల : కలకోవలో ప్రచారం నిర్వహిస్తున్న సత్తయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు


మఠంపల్లి : వరదాపురంలో ఉపాధి పనులు చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల : ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ కటికం సత్తయ్య గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మునగాల, రేపాల, కలకోవ గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420 హామీలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, తొగరు రమేష్, తొగరు సీతారాములు, నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, ఎలక వెంకటరెడ్డి, నాయకులు మండవ సత్యనారాయణ, చినవెంకన్న, లింగయ్య, వెంకన్న, శ్రీను, ఆదిరెడ్డి, సత్యనారాయణ, కృష్ణమూర్తి, పెద్ద లక్ష్మీనరసింహం, వీరస్వామి, సత్యనారాయణ, వీరారెడ్డి, దేవదాసు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మఠంపల్లి : మండలంలోని వరదాపురంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు°ఎపిచ్చయ్య, బాలాజీనాయక్, బత్తుల సైదయ్య, మల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : నల్గొండ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం చిలుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నడిగూడెం : ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలంటూ ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బృందానపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు గోలి సునిత, పార్టీ నాయకులు అనంతుల ఆంజనేయులు, కాసాని ఉపేందర్, పుట్టా సీతయ్య, వీరస్వామి, నాగరాజు, వెంకన్న, ఏడుకొండలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోతె : మండలంలోని లాల్‌తండా, భోళ్లతండా, బీక్యతండాతో పాటు పలు గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు ఆరె లింగారెడ్డి, శంకర్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.


చిలుకూరులో..


నడిగూడెం : బృందావనపురంలో..

ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి


కోదాడరూరల్ : నడిగూడెం ఎంపీపీ జ్యోతిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


మోతె : పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి


అనంతగిరి : కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న త్రిపురవరం ఎంపీటీసీ జానకి

కోదాడరూరల్ : పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో నడిగూడెం ఎంపీపీ, కోదాడ పట్టణానికి చెందిన నలుగురు కౌన్సిలర్లతో పాటు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని 5 లక్షల మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. పార్టీలో చేరిన వారిలో నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతిమధుబాబు, తెలంగాణ ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ, రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు కట్టెబోయిన జ్యోతిశ్రీనివాస్, వెంపటి పద్మ, అల్వాల అపర్ణ, గుండెల సూర్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, పశ్య నవీన్‌రెడ్డి, సిరిపురంనకు చెందిన మాజీ ఎంపీపీ కాసాని విమల, వెంపటి రామారావు, పసుపులేటి జనార్దన్, కాసాని వెంకటేశ్వర్లు, మొక్క రామయ్యతో పాటు మరో 100 మంది నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, పార సీతయ్య, బుత్కూరు వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మోతె మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తా

మోతె : మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. గురువారం మండలంలోని రావిపహాడ్, సిరికొండ, హుస్సేన్‌బాద్, అప్పన్నగూడెం, మామిళ్లగూడెంలో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ 5 నెలల పాలనలో కోదాడ నియోజకవర్గానికి మంత్రి, ఎమ్మెల్యే కోటాలో సుమారుగా 450 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రఘువీర్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ పుల్లారావు, ఎంపీపీ ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి, నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, సామ చిన వెంకటరెడ్డి, ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, నూకల మధుసుదన్‌రెడ్డి, మాత్రునాయక్, నంద్యాల అరుణమ్మ, పులి ఈదయ్య, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, జానకిరాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

రావిపహాడ్ గ్రామంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో సుమారు వంద కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేశారు. పార్టీలో చేరిన వారిలో పొడపంగి యలమంచి, కోడి గంగయ్య, కరుణాకర్‌రెడ్డి, కాంపాటి వెంకన్న, పొడపంగి బాబు, పొడపంగి గుర్వయ్య, సత్యం, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి త్రిపురవరం ఎంపీటీసీ

అనంతగిరి : మండలంలోని త్రిపురవరంనకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు, ఎంపీటీసీ కొత్త జానకినారాయణరెడ్డి గురువారం కోదాడలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీకి ఓటేస్తే మురిగినట్లే


నేరేడుచర్ల : నర్సయ్యగూడెంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


మఠంపల్లి : పెదవీడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేరేడుచర్ల : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేస్తే మురిగిపోతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ అలక సరితసైదిరెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో నల్లగొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, నాయకులు మలిగిరెడ్డి మల్లారెడ్డి, భగవంత్‌రెడ్డి, శ్రీను, సైదులు, రాంరెడ్డి, శ్రీకాంత్, వెంకన్న, ప్రభాకర్, నాగార్జున్‌రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రయ్య, పుల్లయ్య, సందీప్, రాంబాబు, భిక్షం, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కూటమి అభ్యర్థి గెలుపునకు సీపీఎం ప్రచారం

మునగాల : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ స్థానానికి ఇండియా కూటమి నుంచి బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ గురువారం మునగాల మండలంలోని కొక్కిరేణిలో సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ్ చేసిన అభివృద్ధితో మెజార్టీ

పాలకవీడు : మండలంలో మంత్రి ఉత్తమ్ చేసిన అభివృద్ధి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తెస్తుందని ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పీటీసీ మాళోతు మోతీలాల్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేయాలని గురువారం జాన్‌పహాడ్, కొత్తతండాలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌వి.సుబ్బారావుతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. నాయకులు బెల్లంకొండ నరసింహారావు, శ్రీకాంత్, కోటయ్య, జ్యోతి, ఉమ, రాణి, బాలసైదా, సైదులు, అల్లాద్దీన్, శేషు, సైదులు, అనిత, లక్ష్మి, మున్ని, సుకన్య పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

హుజూర్‌నగర్ : పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి నల్లగొండ ఎంపీ అభ్యర్థి కె.రఘువీర్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు కోరారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.వెంకట్ రెడ్డి, కె.శ్రీనివాస్, కె.సూర్యనారాయణ, బ్రహ్మం, శ్రీనివాస్, రామరాజు, నరసయ్య, వెంకటరెడ్డి, రమేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు గురువారం హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఐ నాయకుల ప్రచారం

చిలుకూరు : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చిలుకూరు మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్, సీపీఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు పెదవీడు, చెన్నాయిపాలెం తదితర గ్రామాల్లో నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి, కొత్తపల్లి కృపానందం, కర్నె వెంకటేశ్వర్లు, రాయలు, శౌరి, రత్నం, సీపీఎం నాయకులు పాండునాయక్, బాలునాయక్, సీపీఐ నాయకులు పున్నయ్య, లాలియానాయక్ పాల్గొన్నారు.


చిలుకూరులో..


పాలకవీడు : జాన్‌పహాడ్‌లో..

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం


సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి

కోదాడరూరల్ : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ మండలంలోని రెడ్లకుంటలో నిర్వహించిన ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి, రేవూరి వెంకటాచారి, గంగవరపు లక్ష్మణ్‌రావు, కనగాల నాగేశ్వరరావు, సాధినేని అప్పారావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి


మాట్లాడుతున్న నల్లపాటి శ్రీనివాస్

మునగాల : పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి బరిలో ఉన్న నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు ఉప్పల జానకిరెడ్డి, భీమపంగు శంకర్, కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల శ్రీనివాస్, చింతకాయల ఉపేందర్, చింతకాయల నాగరాజు, మండవ శ్రీనివాస్‌గౌడ్, గండు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.